క్లుప్తంగా

కుట్టు మిషన్లు పంపిణీ



కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎస్కే చాంద్

రామన్నపేట : మండల కేంద్రంలో హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు తెలంగాణ ఉద్యమ ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్రకన్వీనర్ ఎస్కే చాంద్ మంగళవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణపొందిన మహిళలకు విడతల వారీగా మిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూనూరు శ్రీనివాస్, రాఘవుల కన్నయ్య, మహ్మద్ షేక్‌లతీఫ్, ఎస్.క్రిష్ణ, బి.రాజు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న కిరణ్ రెడ్డి

వలిగొండ : మండలంలోని మొగిలిపాకలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి సహకారంతో మంగళవారం ముస్లిం కు టుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశా రు. కార్యక్రమంలో భిక్షపతి, సత్తయ్య, శంకర య్య, నరసింహ, విష్ణు చారి, ఇంద్రా రెడ్డి, సత్యారాములు, సయ్యద్, మౌలానా పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నియామక పత్రం అందజేస్తున్న భూరెడ్డి జనమేజయరెడ్డి

మోటకొండూర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని భారతీయ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భూరెడ్డి జనమేజయరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో బూత్ అధ్యక్ష ఎన్నికలను నిర్వహించారు. అనంతరం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పచ్చిమట్ల హరికృష్ణగౌడ్, రేసు నాగిరెడ్డి, దాసం నాగరాజు, బండ జలేందర్, బాలకృష్ణారెడ్డి, నరేష్, మహేష్, రాజశేఖర్, చైతన్య, అనిల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

ఆత్మకూరు(ఎం): పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం బూత్ కమిటీల గురించి చర్చించారు. బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బొబ్బల ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు దయ్యాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి, నాయకులు బూడిద నర్సింహ, ఆకుల రవీందర్, పానగాని సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

గుండాల : మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు రావుల మల్లేష్ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గొర్లపల్లి సురేష్, అల్వాల ప్రశాంత్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో అవిజయభాస్కర్‌రెడ్డి, సోమరాజ్, బుక్కా చంద్రశేఖర్, రాజు, కాలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పద్య పోటీలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకులంలో మంగళవారం పాలకూర్ల శివయ్య స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పద్య పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ ఆధ్యాత్మిక, వైజ్ఞానిక, సాంఘీక, సారస్వత, రాజకీయ సంస్కృతి సాంప్రదాయాల సంపూర్ణ జీవన చిత్రమే మన భారతదేశ భాగవతాలన్నారు. తెలుగు భాషను విశ్వవ్యాప్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరోజమ్మ, ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



బహుమతులతో విద్యార్థులు

ఊరూరా ఉగాది వేడుకలు

- శ్రీ క్రోధి నామ సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు
- ఆలయాల్లో పంచాంగం చదివి వినిపించిన పూజారులు



భువనగిరి : బీజేపీ కార్యాలయంలో ఉగాది పచ్చడి స్వీకరిస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం) : పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు



మోటకొండూర్ : పంచాంగ శ్రవణం వింటున్న గ్రామస్తులు



భూదాన్‌పోచంపల్లి: మార్కండేశ్వరస్వామి ఆలయంలో పంచాంగం చదువుతున్న అర్చకులు



చౌటుప్పల్ : సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

భువనగిరి : పట్టణ ప్రజలు మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పట్నం కపిల్, మేడి కోటేష్, భిక్షపతి, మల్లిక,నగేష్, ఉడుత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

పట్టణంలోని రెడ్డివాడ పరిధిలో గల శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం జిల్లా బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సవర నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు పోచంపల్లి రమణరావు, ఉపాధ్యక్షుడు విశ్వేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కప్పగంతుల నాగరాజు శర్మ, ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాస్, సునీల్, రామకృష్ణ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో..

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన పంచాంగాన్ని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐరుకుల్లా రామకృష్ణతో పాటు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నారాయణ మణికంఠ శర్మ, జోషి పవన్ కుమార్ శర్మ, దూదిపాల శ్రీనివాస్ శర్మ, కపానగరం పనీందర్, హరికీర్తి వేణుగోపాల్ శర్మ, రామకృష్ణ శర్మ, మారుతి పవన్‌కుమార్ శర్మ, వినయ్ పంతులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలవ్యాప్తంగా ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

యాదగిరిగుట్ట రూరల్: మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు ప్రారంభించారు. లింగోజిగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ రమనగోని శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి,ధర్మకర్తలు కాంకెట్టి చంద్రశేఖర్, పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహ, ప్రముఖులు బడుగు మాణిక్యం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఉప్పల కృష్ణ, పిల్ల బుచ్చయ్య, ఊదరి రంగయ్య, కడారి అయిలయ్య, పర్నె అంజిరెడ్డి, ఊడుగు మల్లేష్, మొగుదాల రమేష్, లక్ష్మీనారాయణ, పోలోజు రాజు, సుర్వి నర్సింహ్మ,శ్రీరాములు, పర్వతాలు, ప్రతాప్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బాలకృష్ణ, పరమేష్, సత్యనారాయణ, తిరుమల్‌రెడ్డి, వనం రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేకపూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. దేవాలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు పంచాగ శ్రవణం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు , పాల్గొన్నారు.

రాజాపేట : మండల వ్యాప్తంగా మంగళవారం ఉగాది వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభయాంజనేయ స్వామి, శ్రీరామకృష్ణ సాయి మందిరం, రేణికుంటలోని సంకల్పసిద్ధి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ఆలయ పూజారులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మామిడి తోరణాలతో, వేప రిమ్మెలతో ఇళ్లను అలంకరించుకున్నారు. శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో పచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, దేవాలయ కమిటి చైర్మన్ గుండెబోయిన అయిలయ్య, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, వివిధ పార్టీల నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్, జన్నాయికోడె యుగంధర్, కోరె భిక్షపతి, సోలిపురం అరుణ, సుల్తాన్ పురుషోత్తం, నాతి రాజు, బూడిద శేఖర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండల కేంద్రంలోని బీరప్ప దేవాలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు . ఆలయాల్లో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కురమ సంఘం సభ్యులు దేవగిరి, బీరుమల్లు, క్రిష్ణమూర్తి ,మారాటి కుమార్, యాదగిరి , మచ్చగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో నూతన పంచాంగాన్ని అర్చకులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా ఉగాది పండుగను మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు.

మోటకొండూర్: మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని దేవాలయాలలో పురోహితులతో పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా మంగళవారం ఉగాది వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయం, శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయాల్లో అర్చకులు క్రోధి నామ పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. అనంతరం ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీల చైర్మన్లు బడుగు చండీకే శ్వర్, అంకం వినోద్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ధ్రువమూర్తికి నవ కలశ స్నపనం, విశేష అలంకరణ, సుదర్శన హోమం, స్వామి వారికి కల్యాణం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన బాబు, విద్యుత్ ఏ ఈ మచ్చేందర్ , ఆలయ సిబ్బంది ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడిని భక్తులకు పంపిణీ చేశారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి పూజారులు లక్ష్మణమూర్తి, రామలింగం శర్మ పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. కార్యక్రమంలో కల్వల సురేందర్‌రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్ పురుగుల వెంకన్న, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, ప్రముఖులు మర్రి ఆనందం, పురుగుల మల్లయ్య, బుర్ర యాదయ్య, బయ్యని రాజు, దేవినేని అరవింద రాయుడు, సోమ వెంకన్న, ఉయ్యాల అంజయ్య, ముప్పా వెంకట్‌రెడ్డి, గౌరు సత్యనారాయణ, పట్వారి అంజయ్య, పురుగుల నర్సింహ, సోమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : రామలింగేశ్వర స్వామి ఆలయంలో..



భూదాన్‌పోచంపల్లి : లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో..



భువనగిరి : పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ సేవా సమితి నాయకులు



రామన్నపేట : చెన్నకేశవ ఆలయంలో పంచాంగం చదివి వినిపిస్తున్న అర్చకులు



అడ్డగూడూరు : ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న కురుమ సంఘం నాయకులు



యాదగిరిగుట్ట రూరల్: మహబూబ్‌పేటలో..



రాజాపేట : రేణికుంట సంకల్ప సిద్ధి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో..



సంస్థాన్ నారాయణపురం : ఉగాది పచ్చడి స్వీకరిస్తున్న భక్తులు



భువనగిరి రూరల్ : సిరివేణికుంటలో..



బొమ్మలరామారం : మర్యాలలో..



వలిగొండ : మత్స్యగిరి ఆలయంలో..



గుండాల : మాసాన్‌పల్లిలో ..

సమాజాన్ని జాగృతం చేసే రచనలు రావాలి



మాట్లాడుతున్న కాసుల ప్రతాప్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : సమాజాన్ని జాగృతం చేసే రచనలు రావాలని కవి, విమర్శకులు కాసుల ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో త్రివేణి సాహితీ సంఘం, కేవీటీ స్పోర్ట్స్ క్లబ్, శ్రీ సూర్య యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు తమ కవితలను వినిపించారు. అనంతరం కవులను సన్మానించారు. చేతివృత్తుల్లో విశిష్ట సేవలందిస్తున్న అంకం ఉమాదేవి, భోగ సుదర్శన్, నందిగామ లక్ష్మీనారాయణలకు ప్రతిభ ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్ కాసుల లింగారెడ్డి, మార్కండేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ప్రముఖ చిత్రకారుడు గుంటి దయానంద్, త్రివేణిసాహితీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తడక యాదగిరి, మాజీ అధ్యక్షుడు పట్నం కృష్ణకుమార్, కేవీటీ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, మాజీ ఉపసర్పంచ్ భారత లవకుమార్, కవులు గజ్జెల రామకృష్ణ, డాక్టర్ పాండాల మహేశ్వర్, సుతారపు వెంకటనారాయణ, వడ్డేపల్లి రాజేశ్వర్, దోర్నాల శ్రీనివాస్, గంజి యుగేందర్, రుద్ర చందు, ఆడెపు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నర్రా రాఘవరెడ్డి జీవితం ఆదర్శనీయం

రామన్నపేట : నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం రాఘవరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి రాఘవరెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, కల్లూరి నాగేష్, మామిడి వెంకట్‌రెడ్డి, నీల ఐలయ్య, పండుగ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



నర్రా రాఘవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు



భువనగిరిరూరల్ : బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



యాదగిరిగుట్ట : గుండ్లపల్లిలో బోనాలు ఎత్తుకుని వెళ్తున్న మహిళలు



భువనగిరి రూరల్ : రాయగిరిలో..

భువనగిరి రూరల్ : మండలంలోని గౌస్‌నగర్ గ్రామంలో మంగళవారం ఉగాది పర్వదినం పురస్కరించుకుని కంఠమహేశ్వరస్వామి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో గౌరవ పెద్దలు వీరస్వామి, భిక్షపతి, మాజీ సర్పంచ్ నల్లమాస అరుణ రమేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు నల్లమాస స్వాతి కుమార్ గౌడ్, రాయగిరి కృష్ణాగౌడ్, నాదం గౌడ్, దానయ్య గౌడ్, బాలయ్య గౌడ్ పాల్గొన్నారు.

రాయగిరిలో..

మండలంలోని రాయగిరి గ్రామంలో మంగళవారం కంఠమహేశ్వరస్వామి బోనాల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది చంద్రం గౌడ్, పెద్ద గౌడ్ పెద్దగాని శ్రీరాములు, మత్తిని సుధాకర్, సుదగాని తిరుపతి, సుదగాని శివకుమార్, గడ్డమీది మల్లేశ్, ఈదులకంటి కరుణాకర్ గౌడ్, సుదగాని రవికుమార్, శంకర్ పాల్గొన్నారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో బుగ్గ పోచమ్మకు బోనాలు తీసి మల్లికార్జున స్వామి పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బాలనర్సింహ యాదవ్, దశరథ, వెంకటేశ్, పాండు, మల్లేశ్, రాయగిరి, హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి గ్రామంలో కంఠ మహేశ్వరస్వామి బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు బోనాలను ఊరేగింపు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మూసీ పరివాహక ధాన్యాన్ని 'ఏ' గ్రేడ్‌గా పరిగణించాలి



మాట్లాడుతున్న కోట రామచంద్రారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మూసీ పరివాహకంలో పండించిన వరి ధాన్యాన్ని 'ఏ' గ్రేడ్ కింద పరిగణించి కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జిబ్లక్‌పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మూసీ పరివాహకంలో 90శాతం వరి పండిస్తున్నారన్నారు. ఏ గ్రేడ్ కింద కాకుండా బీ-గ్రేడ్ కింద కొనుగోలు చేస్తుండడంతో ఒక్క పోచంపల్లి మండల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు. అలాగే ధాన్యానికి రూ.500ల బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పగిళ్ల లింగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, మంచాల మధు, సామ జంగారెడ్డి, సత్తిరెడ్డి, పద్మారెడ్డి, పాండురెడ్డి, మల్లారెడ్డి, దయాకర్‌రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన కర పత్రాలను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితా లక్ష్మీనర్సింహ్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు తమవంతు సహకారం ఉంటుందన్నారు. విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు కోమటి మత్స్యగిరి, బిక్షపాటి గోవర్ధన్‌రెడ్డి, దంతూరి భాను, పిట్టల సంపత్, నిలిగొండ హరీష్, జయప్రసాద్, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, ఆరె మచ్చగిరి, వాడపల్లి సాయి, వంశీ, పంగ నర్సింహ, చిర్రబోయిన హరీష్, వెంపల్ల నర్సిరెడ్డి, కోల దినేష్, ఏనుగు రంజిత్‌రెడ్డి, సాయి, మత్స్యగిరి, ఎడ్ల గణేష్, హరీష్ పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఆలయ హుండీని లెక్కించారు. రూ.22,030 ఆదాయం వచ్చిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల మంజుల, శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, ఆలయ అధ్యక్షుడు మునుకుంట్ల మల్లేశం, ప్రధానకార్యదర్శి కుడుముల బస్వారెడ్డి, సలహాదారులు పాశం సంజయ్‌బాబు, పాశం రఘుపతి, లందగిరి భీమయ్య, ఆకుల ధర్మయ్య, గౌరవ అధ్యక్షుడు లందగిరి వెకంటేశం, ప్రతినిధులు దుబ్బాక శశిధర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కానుగు బాలరాజు, గుండెబోయిన నర్సింహ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

మోటకొండూర్: మండల కేంద్రంలోని ముస్లింలకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఝిల్లంల సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడారు. మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరబోయిన మల్లేష్‌యాదవ్, భాస్కరుణి రఘునాథరాజు, బోయిని ఝాన్సీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, తండ రంగయ్య, అనంతుల నవీన్‌రెడ్డి, వంగాల మల్లేష్, భూమండ్ల అశోక్, ఎండీ మంజూర్, లతీఫ్, బురాన్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు లోడి మహేష్, రంగ శ్రీకాంత్, మహేష్, గుండెగాని వినయ్, సోమేశ్వర సాయి, నాగం సందీప్, పవన్ సాయి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలి

చౌటుప్పల్ : సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిఒక్కరూ గౌరవించాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. మండల పరిధిలోని పంతంగి గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో రూపొందించిన తెలుగు నూతన సంవత్సర క్యాలండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికే మన సంస్కృతి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, బీజేపీ మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్, నాయకులు పాలకూర్ల జంగయ్య, సప్పిడి లింగారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.